క్లుప్తంగా

నృత్య కళాకారుడికి వివేకరత్న అవార్డు



వివేకరత్న అవార్డుతో నృత్య కళాకారుడు హేమబద్రీనాథ్

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరానికి చెందిన నృత్య కళాకారుడు హేమాద్రి బద్రీనాథ్‌కు కోల్‌కతాలో సోమవారం వివేకానంద ఫౌండేషన్ ఆర్ట్ కల్చరల్ వారు వివేకరత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. హేమాద్రి బద్రీనాథ్ శ్రీబాలరాజరాజేశ్వరి కూచిపూడి నృత్యాలయం స్థాపించి పిల్లలకు శిక్షణ ఇస్తున్నారు. అనేక పుణ్యక్షేత్రాలు, తన చిన్నారులతో నృత్య ప్రోగ్రామ్‌లు ఇవ్వడంతో పాటు ఢిల్లీ, మైసూరు, ముంబయి, హైదరాబాద్ వంటి నగరాల్లో నృత్య ప్రదర్శనలు ఇచ్చినందుకు వివేకానంద ఫౌండేషన్ ఆర్ట్ కల్చరల్ సంస్థ వివేకరత్న అవార్డుతో సత్కరించినట్లు ఆయన తెలిపారు.

ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ


శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

కడియం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సుస్థిర అభివృద్ధి సూచికల తయారీ అంశంపై గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ కె.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పేదరికాన్ని రూపుమాపడం, గ్రామీణాభివృద్ధిలో సుస్థిర లక్ష్యాల అవసరం తదితర అంశాలపై రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తారని ఎంపీడీఓ తెలిపారు. ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్, దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య తదితరులు పాల్గొన్నారు.

యువతపైనే దేశ భవిష్యత్

కంబాలచెరువు: యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, డ్రగ్స్ వినియోగించినా, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో మంగళవారం 'మీ భద్రత మా బాధ్యత' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత, రక్షణ, వారికి ధైర్యం కల్పించే విధంగా జిల్లా ఎస్పీ మహిళా రక్షక్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డీవీ రమణమూర్తి, మహిళా రక్షక్ ఎస్సై నాగరత్నం, ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల మహిళా సాధికారత సెల్ సభ్యులు జి.కోటమ్మ, వై.స్వర్ణశ్రీ, సీహెచ్ కుసుమ గాంధీ పాల్గొన్నారు.

హెచ్‌ఎం అకౌంట్ టెస్ట్ హాల్ టికెట్ల విడుదల

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): హెచ్‌ఎం అకౌంట్ టెస్ట్ హాల్ టికెట్లు విడుదలయ్యాయని, దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులంతా డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హత గల ఉపాధ్యాయులకు ఈ నెల 21, 22 తేదీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ నిర్వహించే హెచ్‌ఎం అకౌంట్ టెస్ట్ డిసెంబర్ 2024కు సంబంధించిన హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో 'డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్' వెబ్‌సైట్ ద్వారా పొందాలని ఆయన తెలిపారు.

రేకుల షెడ్డు దగ్ధం


రేకుల షెడ్డులో మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని రాజవోలు రోడ్డులో మంగళవారం మధ్యాహ్నం ఓ రేకులషెడ్డు దగ్ధమైంది. తేజో రాజఫణికుమారికి చెందిన రేకుల షెడ్డును పాతబొమ్మూరు గ్రామానికి చెందిన అశోక్ అద్దెకు తీసుకున్నారు. ఆ షెడ్డులోని ఫ్రిజ్, బెడ్లుతో పాటు ఇతర ముఖ్యమైన వస్తువులు దగ్ధమయ్యాయి. ఇంట్లో పెయింటింగ్‌కు సంబంధించిన ఆయిల్స్ ఉండడంతో మంటలు వ్యాప్తి చెందినట్లు జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి పి.శ్రీనివాస్ తెలిపారు. ఆస్తినష్టం సుమారు రూ.80 వేలు ఉంటుందని అంచనా వేశారు. రోడ్డుకు అతి సమీపంలో ఈ రేకుల షెడ్డు ఉండడంతో మంటలను చూసేందుకు అధిక సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకోవడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

రోగాల గాలివీచే...

- చలిగాలుల నుంచి చిన్నారుల సంరక్షణ అవశ్యం
- సీజనల్ వ్యాధులతో పెనుముప్పు
- జాగ్రత్తలతో ఆరోగ్య సమస్యలు దూరం


రాజమహేంద్రవరంలో ఉన్ని దుస్తుల విక్రయ దుకాణం

రాజమహేంద్రవరం రూరల్: శీతాకాలం వచ్చేసింది.. చలి చంపేస్తోంది.. పది గంటలైనా పొద్దెక్కని మంచుతో పిల్లల నుంచి పెద్దలను వణికిస్తోంది. రాత్రిళ్లు చలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటోంది. ఈ వాతావరణం పిల్లల ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతోంది. పిల్లల రోగనిరోధక శక్తి క్షీణించి ఆరోగ్యం సన్నగిల్లుతోంది. ఫలితంగా పిల్లల్లో చురుకుదనం తగ్గిపోతోంది. అనేక సీజనల్ వ్యాధుల బారిన పడేలా చేస్తోంది. సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరం బ్యాక్టీరియా, జెమ్స్‌తో పోరాడే రోగ నిరోధక శక్తిని కోల్పోతుంది. పిల్లలు.. పెద్దలైనా చలికాలంలో సరైన ఆరోగ్య నియమాలు పాటించడం చాలా ముఖ్యం. అంతేకాకుండా ఆహార అలవాట్లలో కొన్ని మార్పులు తప్పనిసరి. పిల్లలకు తగినన్ని పోషకాలు, విటమిన్లు, మినరల్స్ ఉండేలా శ్రద్ధ తీసుకోవాలి. ఆకుకూరలు తినడం ద్వారా అధిక మొత్తంలో ఇవి లభిస్తాయి. పాలకూర, మెంతికూర, ఉల్లికాడలు, తాజా వెల్లుల్లిని పిల్లల ఆహారంలో చేర్చడం ఉత్తమం. శీతాకాలంలో ఎక్కువగా దగ్గు, జ్వరం, జలుబు వంటివి వస్తుంటాయి. ఈ కాలంలో వైరస్, బ్యాక్టీరియా సులభంగా వ్యాప్తి చెందుతాయి. ఈ క్రమంలో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎలాంటి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం రండి.



- పిల్లలను తీవ్రమైన చలి నుంచి రక్షించి, వారి శరీరం వెచ్చగా ఉండేలా ఉన్ని స్వెట్టర్లు వాడాలి. చలి తీవ్రత ఎక్కువగా ఉంటే చేతులకు గ్లౌజ్‌లు, కాళ్లకు సాక్స్ వేయాలి. శరీరానికి నేరుగా చలిగాలి తగలకుండా చూసుకోవాలి. వెచ్చదనం తగ్గితే జ్వరం వచ్చే అవకాశం పెరుగుతుంది.
- పిల్లల గది, ఆడుకునే ప్రదేశాలు, చదువుకునే ప్రదేశం అన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూడాలి. దుస్తులు, సాక్స్, స్కూల్ బ్యాగ్‌లు, బొమ్మలు అన్నీ పొడిగా, శుభ్రంగా ఉంచాలి.
- పిల్లలకు ఏడాదంతా పౌష్టికాహారం అందించడం అత్యవసరం. తినే ఆహారంపైనే వారి ఇమ్యూనిటీ ఆధారపడి ఉంటుంది. పాలు, పండ్లు, గుడ్లు, కూరగాయలు, ఆకుకూరలను ఎక్కువగా ఇవ్వాలి. పిల్లలు ఆహారం తీసుకునే ముందు చేతులు, కాళ్లు బాగా కడుక్కోవాలని చెప్పాలి. విటమిన్-సి, ఐరన్, జింక్ వంటి మినరల్స్ అధికంగా ఉన్న ఆహారాన్ని అందిస్తే రోగ నిరోధకశక్తి పెరుగుతుంది.
- చలికాలంలో చర్మం త్వరగా పొడిబారిపోతుంది. సాధారణంగా ఎక్కువగా దాహం వేయదు. అందుకే పిల్లలు ఎక్కువ నీరు తాగరు. తగినంత నీరు తాగకపోతే చలికాలంలో శ్వాసకోశ ఇబ్బందులు ఏర్పడతాయి. జలుబు, దగ్గు వచ్చే అవకాశం ఉంది. శరీరంలోని వ్యర్థాలు బయటకెళ్లడం కష్టమవుతుంది. అందువల్ల పిల్లల్లో నీరు బాగా తాగిస్తూ ఉండాలి. నీరు చర్మాన్ని తేమగా ఉంచి బ్యాక్టీరియాతో పోరాడేలా చేస్తుంది.
- సాధారణంగా జలుబు చేసిన ప్రతిసారీ పిల్లలకు యాంటీబయాటిక్ ఇస్తుంటారు. ఫార్మసీకి వెళ్లి యాంటీబయాటిక్స్ తీసుకురావడం, జలుబు, దగ్గుకు సొంతంగా మందులు వేయడం సరికాదు. సకాలంలో వైద్యులను సంప్రదించి తగిన వైద్యం అందించాలి.
- పిల్లలకు ఎక్కువగా సూర్యకాంతిలో ఆడుకునే అవకాశం ఇవ్వాలి. రెగ్యులర్ వ్యాయామం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రన్నింగ్, జాగింగ్, సైక్లింగ్, స్కిప్పింగ్ లాంటివి చేయించాలి. వ్యాయామం వల్ల శరీరంలో వెచ్చదనం పెరుగుతుంది. ఎక్కువగా చలిగా ఉన్నప్పుడు పిల్లలను బయటకు తీసుకెళ్లొద్దు.

సొంత వైద్యం మంచిది కాదు

> శీతాకాలంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి. చలికాలంలో పిల్లలకు ఎక్కువగా జలుబు, దగ్గు, జ్వరం వస్తుంటాయి. జలుబు, దగ్గు ఉంటే బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా మాస్క్ ధరించడం మంచిది. పిల్లలకు జలుబు, దగ్గు వస్తే సొంత వైద్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఇన్‌ఫ్లూయెంజా వ్యాక్సిన్ పిల్లలకు వేయించాలి. ఉన్ని స్వెట్టర్లు వేయాలి. పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా రోగ నిరోధకశక్తి పెరుగుతుంది.
>
> – మోహన్ చంద్రన్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్, పీడియాట్రిక్, ప్రభుత్వ ఆసుపత్రి, రాజమహేంద్రవరం

గ్రామ రెవెన్యూ సదస్సుకు 32 అర్జీలు

రాజమహేంద్రవరం రూరల్: శాటిలైట్‌సిటీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మోరంపూడి (శాటిలైట్‌సిటీ) గ్రామ రెవెన్యూ సదస్సుకు 32 అర్జీలు వచ్చాయని రూరల్ తహసీల్దార్ జయ సూర్యకుమార్ తెలిపారు. గ్రామ రెవెన్యూ సదస్సును డిప్యూటీ కలెక్టర్ వేదవల్లి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను 45 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. అర్జీల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు, రోడ్డు ఆక్రమణలను తొలగించాలని అర్జీలు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు.

సినిమాలు



శ్యామల : పుష్ప–2
సూర్యమినీ : పని
సూర్యప్యాలెస్ : మిస్‌యూ
స్వామి : పుష్ప–2
అశోక : పుష్ప–2
శివజ్యోతి : పుష్ప–2
అనుశ్రీ : పుష్ప–2
రాజా : పుష్ప–2
ఊర్వశి : మిస్‌యూ
మేనక : అమరన్
రంభ : ప్రణయగోదారి,సమిధ
కుమారి : లక్కీభాస్కర్
అప్సర : పుష్ప–2

నామవరం
వీఎస్.మహల్ : పుష్ప–2

ధవళేశ్వరం
మురళీకృష్ణ : పుష్ప–2

కడియం
వెంకటసూర్య : పుష్ప–2

నర్సరీల ఫోన్ నంబర్లు

సత్యనారాయణ నర్సరీ గార్డెన్స్	94403 18373
సత్యదేవ	93940 89571
వీరహనుమాన్	94401 76254
సత్యనారాయణ	93939 11199
అంబికా	93911 16111
వెంకటసూర్య	99596 97999
సత్యజానకి దుర్గ	93488 85859
విజయదుర్గా	93979 22226
సాయిరామకృష్ణ	94901 67345
శివపార్వతి	98496 95729
తారకజయలక్ష్మి	0883 2453496
ఓం సాయిరామ్	99637 15415
మురళీకృష్ణ	99089 89205
సత్య భాస్కర	94403 95494
వరలక్ష్మి	94403 32989
గౌతమి	94404 90209
దుర్గా ప్రసన్న	93463 14808
లక్ష్మీ	99633 46686
కేదార్‌నాథ్	99892 42413
రంగనాథ్	95736 22999
సాయిరామ్	97013 03991
సత్యసూర్య	94411 43695
జ్యోతి	98660 45378
సూర్యలక్ష్మి	94406 69084
శాంతి	98663 67899
దుర్గామణికంఠ	99497 55666
అనంతలక్ష్మి	98660 00339
వీర వెంకట సత్యనారాయణ	94408 64591
సాయిసత్య	91776 79597
రామాంజనేయ	99664 88419

సెల్ఫ్ అసెస్‌మెంట్ ప్రశ్నపత్రాల పంపిణీ


హెచ్‌ఎంలకు ప్రశ్నపత్రాలను అందజేస్తున్న డీఐ దిలీప్‌కుమార్

కంబాలచెరువు: సెల్ఫ్ అసెస్‌మెంట్ టర్మ్–1 ప్రశ్నపత్రాలను పూర్తి భద్రతా చర్యల మధ్య హెచ్‌ఎంలకు పంపిణీ చేస్తున్నట్లు అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (డీఐ) బి.దిలీప్‌కుమార్ తెలిపారు. సోమవారం జరగాల్సిన గణితం ప్రశ్నపత్రం ఎక్కడో లీక్ అయ్యిందన్న వార్త వల్ల ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి 20న నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఇప్పటి నుంచి జరగాల్సిన పరీక్షల ప్రశ్నపత్రాలను పోలీస్ కస్టడీ నడుమ స్ట్రాంగ్ రూమ్‌లో పెట్టి సీల్ చేస్తామన్నారు. పరీక్ష సమయానికి గంట ముందు మాత్రమే రూమ్ సీల్ ఓపెన్ చేసి హెచ్‌ఎంలకు ప్రశ్న పత్రాలు అందజేస్తామని చెప్పారు. హెచ్‌ఎంలు అత్యంత కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష పూర్తయ్యే వరకూ ప్రశ్నపత్రాలు రహస్యంగా భద్రపరచాలన్నారు. ఎక్కడైనా పేపర్ లీక్ అయ్యిందన్న వార్త వస్తే, అందుకు ఆ హెచ్‌ఎంలే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. అలాంటి సందర్భాల్లో బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి వాసుదేవరావు ఆదేశాలు జారీ చేశారన్నారు. కార్యక్రమంలో సీఆర్ఎంటీలు జయంతి శాస్త్రి, జె.శ్రీనివాసరావు, పబ్బినీడి ప్రసాద్, కుమారి, ఇందిర, నాగలక్ష్మి, కోటేశ్వరి, సునీత పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల వెబ్‌సైట్ ఆవిష్కరణ


వెబ్‌సైట్ ఆవిష్కరణ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర, అధ్యాపకులు

కంబాలచెరువు (కంబాలచెరువు): యూటీబీహెచ్ ఏపీ 2025 వెబ్‌సైట్‌ను అధికారికంగా స్థానిక ఆర్ట్స్ కళాశాల మంగళవారం ప్రారంభించి ఓ ప్రత్యేక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే చేతుల మీదుగా ఈ వెబ్‌సైట్‌ను అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం చేయడానికి, యూడీబీహెచ్‌ఏపీ 2025కు సంబంధించిన అన్ని కార్యకలాపాలకు కేంద్ర వేదికగా సేవలందించడానికి ఈ వెబ్‌సైట్ రూపుదిద్దుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ వెబ్‌సైట్‌లో విద్యార్థులు పాల్గొనడం, నిర్వహణను మరింత చేరువ చేసేలా రూపొందించినట్టు చెప్పారు. జాతీయ యువజనోత్సవంగా ఏర్పాటు చేసిన ఈ వెబ్‌సైట్ దేశ వ్యాప్తంగా విద్యార్థులను ఒకచోట చేర్చి వారి ప్రతిభ, సృజనాత్మకత, ఆవిష్కరణలను సాంస్కృతిక, విద్యా సహపాఠ్య కార్యక్రమాల ద్వారా ఘనంగా వేడుకగా జరుపుకోనుంది. ఇందులో 4 ఆన్‌లైన్, 6 ఆఫ్‌లైన్ పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు.

పెన్షన్ పొందడం ప్రాథమిక హక్కు


సత్కారం పొందిన పెన్షనర్లతో సంఘ సభ్యులు

సీటీఆర్ఐ: ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ అయిన తరువాత పెన్షన్ పొందడం ప్రాథమిక హక్కు అని రాజమహేంద్రవరం పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కేకే సంజీవరావు అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా ట్రెజరీ కార్యాలయ ప్రాంగణంలోని పెన్షనర్స్ బిల్డింగ్ స్థలంలో అంతర్జాతీయ పెన్షనర్స్ దినోత్సవం నిర్వహించారు. 70, 80 ఏళ్లు నిండిన పెన్షనర్లను సత్కరించారు. ఈ సందర్భంగా సంజీవరావు మాట్లాడుతూ నాకారా ఒక డిఫెన్స్ మినిస్ట్రీ ఆఫీసర్‌గా పనిచేస్తూ, ఆనాడు రిటైర్డ్ ఉద్యోగులు చాలీచాలని పెన్షన్‌తో దుర్భర జీవితాలను గడుపుతున్నారని చూసి కలత చెందారన్నారు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో పోరాడినా న్యాయం జరగక, సుప్రీం కోర్టులో కేసు వేసి, పెన్షన్ అనేది ఉద్యోగులకిచ్చే దయాధర్మ భిక్ష కాదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం వారి ప్రాథమిక హక్కని వాదించి నేటి లిబరలైజ్డ్ పెన్షన్ రూల్స్ తెచ్చిన మహావ్యక్తి అని అన్నారు. అందుకే ఏటా డిసెంబర్ 17న జాతీయ పెన్షనర్ల డేగా జరుపుకొంటున్నామని తెలిపారు. డీటీఓ సత్యనారాయణ, ఏటీఓకే పూజవిహారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

రూ.37 లక్షల పనులపై విచారణకు ఆదేశం


కడియంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

కడియం: కడియం మండల పరిధిలో 627 పనులకు రూ.4,69,20,000 ఉపాధి హామీ పథకం నిధుల ఖర్చుపై మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ నెల 4 నుంచి 12వ తేదీ వరకు తనిఖీ బృందాలు చేసిన పరిశీలన నివేదికలను సమావేశంలో వెల్లడించారు. ఇందులో రూ. 37,49,854ల విలువైన పనుల్లో తనిఖీ బృందాలు అవకతవకలు గుర్తించారు. ఆయా పనులను ఎంపీడీఓ స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రూ. 6,37,000లు విలువైన పనులను నిర్ణీత సమయంలో ఇంకా పూర్తి చేయని కారణంగా, పది రోజుల్లోపు వాటిని పూర్తి చేసి, ఫోటోలు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. రూ.17 వేలను రికవరీ చేయడంతో పాటు, రూ.4 వేలు ఫెనాల్టీ విధించారు.

ఎంఎస్ఆర్ఈజీఎస్‌లో 588 పనులకు గాను వేతనాలు, మెటీరియల్స్‌కు రూ. 1,71,16,907లు, పీఆర్‌లో 37 పనులకు వేతనాలు, మెటీరియల్స్‌కు 29,47,1132 వెచ్చించినట్లు సమావేశంలో వెల్లడించారు. అలాగే ఆర్‌డబ్ల్యూఎస్‌లో రెండు పనులకు మెటీరియల్‌కు రూ.3,31,961లు ఖర్చు చేసినట్లు ప్రకటించారు. ఎంజీఎన్ఆర్‌జీఎస్ పీడీ ఎ.నాగమహేశ్వరరావు, ఎస్ఆర్‌పీ డి.తులసీనాయక్, డ్వామా ఏపీడీ బి.రామప్రసాద్, స్టేట్ టీమ్ మానిటరింగ్ మెంబర్ వై.గౌరీశంకర్, అంబుడ్స్‌మెన్ పర్సన్ ఖాదర్ బాషా, ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, ఎంపీడీఓ కె.రమేష్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సాగుకు సన్నద్ధం


హుకుంపేటలో వరి నాట్లు వేస్తున్న బెంగాలీ కూలీలు

- జోరుగా వరి నాట్లు
- ఖరీఫ్ కోతలు పూర్తి

రాజమహేంద్రవరం రూరల్: ఖరీఫ్ వరి కోతలు 99 శాతం పూర్తి కావడంతో రూరల్ నియోజకవర్గంలో రైతులు రబీ సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఒకపక్క ఖరీఫ్ కోతలు పూర్తికావడం, ధాన్యం అమ్మకాలు జరగడంతో బోర్ల కింద ఉన్న పంట పొలాల్లో జోరుగా నారుమడులు, వరి నాట్లను వేస్తున్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో రూరల్ మండలంలో రబీలో 3,100 ఎకరాలకు 1,205 ఎకరాల్లో ఇప్పటి వరకూ వరి నాట్లను రైతులు పూర్తి చేశారు. కడియం మండలంలో 4 వేల ఎకరాలకు 50 శాతం నాట్లు పూర్తయ్యాయి. రైతులు నెల రోజుల ముందు నుంచే దుక్కు దున్ని, నారుమడులు వేయడంతో పాటు, వరి నాట్లు సైతం వేశారు. ఖరీఫ్ పంట పూర్తిగా రైతుల చేతికి వచ్చే పరిస్థితి ఉండకపోవడంతో రైతులు ఏటా రబీ సాగుపై ఆశలు పెట్టుకుని సాగు చేస్తుంటారు. వరదలు, తుపాన్లు, భారీ వర్షాలకు ఖరీఫ్‌లో వేసిన వరి పంట దెబ్బతినడంతో దిగుబడులు అంతంత మాత్రంగా ఉన్నాయి. కొంతమంది రైతులకు పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉంది. రబీ పంట రైతుకు లాభసాటిగా ఉంటుంది. రబీలో అధిక దిగుబడులు వస్తున్న వంగడాలను రైతులు సాగు చేస్తున్నారు. ఎంటీయూ 1121, 1153, 1156 వంగడాలు అధిక దిగుబడులు ఇస్తున్నాయి. ఇందులో ఎంటీయూ 1121 వంగడాన్ని ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఈ వంగడాల కాల పరిమితి 117 నుంచి 120 రోజులు ఉంటుంది.

సమయం వృథా కాకుండా..

రూరల్ నియోజకవర్గంలో అధిక శాతం రైతులు వరి నాట్లు వేసేందుకు బెంగాలీ కూలీలనే వినియోగిస్తున్నారు. దీనివల్ల చాలా వరకూ ఖర్చు తగ్గుతుంది. ఎకరానికి బెంగాలీ కూలీలకు రూ.3,500 వరకూ ఖర్చవుతుంది. ఇక్కడ కూలీలతో వరి నాట్లు వేయిస్తే రూ.5 వేలు అవుతుంది. ఖర్చు తగ్గడంతో పాటు బెంగాలీ కూలీలు తాడు కట్టి వరినాట్లు వేయడం నారు సైతం వృథా కాకుండా ఉంటుంది.

పెట్టుబడి సాయం లేకున్నా...

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పేరుతో ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్న హామీ ఇప్పటి వరకూ అమలు కాలేదు. కొంతమంది రైతులు వడ్డీలకు డబ్బు తీసుకుని వరి నాట్లు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

బెంగాలీ కూలీలతో ఖర్చు తక్కువ



> పంట పొలాల్లో బెంగాలీ కూలీలతో వరి నాట్లు వేయించడంతో ఖర్చు తక్కువతో పాటు, వరి నారు సైతం వృథా కావడం లేదు. గతంలో కూలీలకు రూ.5 వేలు ఖర్చయితే ఇప్పుడు బెంగాలీ కూలీలకు ఎకరానికి రూ.3,500 అవుతుంది. దీంతో వ్యవసాయానికి పెట్టుబడి తగ్గుతుంది.
>
> – కురుమళ్ల ఆంజనేయులు, రైతు, హుకుంపేట


వరి నాట్లకు సిద్ధంగా ఉంచిన నారుమడులు

కడియం నర్సరీలు

శ్రీఈశ్వరఫామ్ నర్సరీ	తాడాల విష్ణుచక్రవర్తి సన్స్	9440536611
శ్రీ ఈశ్వర నర్సరీ	తాడాల వీరాస్వామి (పెదకాపు)	9948417279
	తాడాల వీరన్న	9392452224
	తాడాల సత్యనారాయణ	9440444997
డాల్ఫిన్ నర్సరీ	తాడాల వీరవెంకట్రావు(బాబ్జి)	9989053949
ఉదయసిరి నర్సరీ	ఈలి సత్తిబాబు	9493338884
శ్రీవీరవెంకట శ్రీనివాసా నర్సరీ	పాటంశెట్టి వెంకట్రాయుడు	9440530534
శ్రీకోదండరామ నర్సరీ	వరదా రామకృష్ణ, బ్రదర్స్	9440361472
శ్రీ స్వాతి నర్సరీ	చిలుకూరి త్రిమూర్తులు	9866414104
శ్రీ వి.వి. సత్యదేవ నర్సరీ	కొత్తపల్లి రాముడు, బ్రదర్స్	9440530515
వసుంధర నర్సరీ	అడపా వెంకటేశ్వరరావు, సన్స్	9966545871
శ్రీ సీతారామ నర్సరీ	తానింకి నాగేశ్వరరావు, బ్రదర్స్	9440156724
స్వామీస్ నర్సరీ	కంచుమర్తి నాగేశ్వరరావు, బ్రదర్స్	9440846158
గోకుల్ నర్సరీ	దండుబోయిన వి.వి. సత్యనారాయణమూర్తి	9440339445
శ్రీ శ్రీనివాసరైతు నర్సరీ	సుంకర గోవిందు	9440444797
శ్రీ వేంకటేశ్వర నర్సరీ	తాడాల కొండయ్య	0883 2453334
శ్రీ రామా నర్సరీ	రత్నం వీరభద్రరావు	9399997977
తాళం నర్సరీ	తాళం సత్యనారాయణ	9849987577
గోదావరి నర్సరీ	తూపాటి వీరబాబు	9849550096
శ్రీ వెంకటసత్యనారాయణ నర్సరీ	పాటంశెట్టి ఆదినారాయణ	9908249414
శ్రీ వెంకటదుర్గా నర్సరీ	పాటంశెట్టి వాసు	9440175930
శ్రీ హేమా గార్డెన్స్	నాళ్ళ వేణుగోపాల్	9704911144
శ్రీ సత్యనారాయణ నర్సరీ	నాగిరెడ్డి సూర్యారావు, సన్స్	9966485558
సత్యం నర్సరీగార్డెన్స్	పాటంశెట్టి చినమహాలక్ష్మినాయుడు, సన్స్	9849666439
శ్రీ రాజరత్నం నర్సరీ	కొత్తపల్లి గంగరాజు, సన్స్	9849640655
శ్రీ గోవిందా నర్సరీ	కడియం నారాయణరావు, బ్రదర్స్	9010050720
శ్రీ వెంకటసాయి నర్సరీ గార్డెన్స్	ఉప్పలూరి వీరాస్వామి, సన్స్	9030183889
శ్రీ దుర్గా శ్రీనివాసా నర్సరీ	పాటంశెట్టి నాగేశ్వరరావు, సన్స్	9912711910
శ్రీ వెంకటదేవినర్సరీ	పాటంశెట్టి శ్రీనివాసరావు	9440463503
శ్రీ సత్యరామయ్య నర్సరీ	పాటంశెట్టి రామయ్యగారి సత్యనారాయణ, సన్స్	9440341887
శ్రీ రాజేశ్వరి నర్సరీ	పాటంశెట్టి సుబ్బారావు, సన్స్	9948227726
శ్రీ శివరత్నగణపతి	గెద్దం ఆదినారాయణ, సన్స్	9849178899
శ్రీ వీరభద్రనర్సరీ, గార్డెన్స్	కొత్తపల్లి వెంకటేశ్వరరావు	9441026375
శివరామనర్సరీ, శివరామ ఫ్లవర్ మర్చంట్స్	పాటంశెట్టి రామారావు సన్స్	9441044078
శ్రీ రామసాయి నర్సరీ	బీవీవీ సుబ్రహ్మణ్యం	9948075239
శ్రీ వెంకట రమణ నర్సరీగార్డెన్స్	దర్మాసనం గోవిందరాజు, సన్స్	9440338116